# శ్రీసాయినాథ మహిమా స్తోత్రం

సర్వం శ్రీసాయి సేవా ట్రస్ట్

Regd. 192/2019




శ్రీ ఉపాసనీ మహరాజ్

## శ్రీసాయినాధ మహిమా స్తోత్రం -శ్రీ ఉపాసనీ మహరాజ్ .

షిర్డి సాయి హారతులలో మధ్యాన్న ,సాయంకాల హరతులలో పాడుకొనే ఈ మహిమా స్తోత్రం ఏంతో విశిష్టమైనది .

ఈ మహిమా స్తోత్రాన్ని బాబా అంకిత భక్తుడైన శ్రీ ఉపాసనీ మహరాజ్ వారిచే షిర్డీ పవిత్ర భూమిలో 1911 సం .లో రచించాడు .

ఈ సంస్కృత శ్లోకాలు బాబా ఆదేశించిన అధ్యాత్మిక శిక్షణలో వుండగా రచించినవి .1912 సం .లో శ్రావణ పౌర్ణమి నాడు ,షిరిడీలో గురుస్థాన్ నందు ,బాబా షిరిడీకి ప్రప్రధముగా వచ్చినపుడు ఆయన వేపచెట్టు క్రింద తపస్సు చేసిన గుర్తుగా వేపచెట్టు క్రింద పాలరాయితో చేసిన పాదుకలు ప్రతిష్టింపబడినవి .ఆ ప్రతిష్టా కార్యక్రమములో పాలరాయి పాదుకలు ప్రతిష్టించిన ఒక చిన్న నిలువుపాటి స్తంభముపై ఈ మహిమా స్తోత్రములోని నాలుగవది ,అయిదవది శ్లోకాలు చెక్కబడినవి. ఈ మహిమా స్తోత్రంలో పదిహేను సంస్కృత శ్లోకాలు గలవు.

ఈ మహిమా స్తోత్రాన్ని సాయిభక్తులందరూ నిత్యమూ పారాయణ చేయుట ఎంతో శ్రేయస్కరం .ఈ శ్లోకాలన్నిటిలోనూ " నమామీశ్వరం సద్గురు సాయినాథం "అన్న శ్లోకం ఒక మకుటం లాంటిది .ఈ మకుటంలో సాయినాధుని ఈశ్వర తత్వం ,సద్గురు తత్వం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది .

ఈశ్వర తత్వం అనగా సర్వ శక్తిమత్వం ,సర్వ వ్యాపకతత్వం ,సర్వజ్ఞత మరియు ఈ సృష్టి యందు ,తనకుగల సంపూర్ణ సర్వసౌభమత్వం

విశదమవుతుంది .నిరంతరం అత్మధ్యాన స్థితి ,తనను సమర్థ సద్గురువుగా భావించి ,ఆశ్రయించినవారికి గురు తత్వం బోధించి ,తనంతవారిగా చేయుటయే గురువుగా తన ఆశయము .పర బ్రహ్మ స్థితితో ,ఒక గురు స్వరూపంగా ,ఈ రెండు తత్వాలు బాబాలో ఒకేసారి కనిపిస్తాయి .బాబాలో గల ఈ అపూర్వ తత్వాలను ఉపసాని బాబా మహరాజ్ రచించిన ఈ మహిమస్తోత్రం లో కనిపిస్తాయి .

నమామీశ్వరం సద్గురు సాయినాథం .

# శ్రీ సాయినాథ మహిమా స్తోత్రము

సంకలనం:

శ్రీ ఉపాసనీబాబా మహారాజ్

సదా సత్స్వరూపం చిదానందకందం
జగత్సంభవస్థాన సంహారహేతుమ్
స్వభక్తేచ్ఛయా మానుషం దర్శయంతం
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్ 1

భవధ్వాంత విధ్వంస మార్తాండమీడ్యం
మనోవాగతీతం మునిర్ ధ్యానగమ్యమ్
జగద్వ్యాపకం నిర్మలం నిర్గుణం త్వాం
నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్ 2

భవాంభోది మగ్నార్దితానాం జనానాం

స్వపాదాశ్రితానాం స్వభక్తి ప్రియాణామ్

సముద్దారణార్థం కలౌ సంభవంతం నమామీశ్వరం సద్గురుం

సాయినాథమ్ 3

సదా నింబవృక్షస్య మూలాదివాసాత్

సుధా స్రావిణం తిక్తమప్యప్రియం తమ్

తరుం కల్పవృక్షాధికం సాధయంతం

నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్ 4

సదా కల్పవృక్షస్య తస్యాధిమూలే

భవద్భావబుద్ధ్యా సపర్యాదిసేవామ్

నృణాం కుర్వతాం భక్తి ముక్తి ప్రదంతం

నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్ 5

అనేకాశ్రుతాతర్క్యలీలా విలాసైః

సమావిష్కృతేశానభాస్వత్ప్రభావమ్

అహంభావహీనం ప్రసనాత్మభావమ్

నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్ 6

సతాం విశ్రమారామమేవాభిరామం

సదా సజ్జనైః సంస్తుతం సన్నమద్భిః

జనామోదదం భక్తభద్రప్రదం తం

నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్ 7

అజన్మాధ్యమేకం పరం బ్రహ్మ సాక్షాత్

స్వయం సంభవం రామేవావతీర్ణమ్

భగవద్దర్శనాత్సంపునీతః ప్రభోహం

నమామీశ్వరం సద్గురుం సాయినాథమ్ 8